క్లుప్తంగా

అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వ సాయం



నగరం: చినమట్లపూడి శివారు మండేవారిమా లపల్లిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు మంగళవారం ఎంపీపీ శ్రీకృష్ణయ్య ప్రభుత్వం, ఎంపీ మోపిదేవి అందించిన ఆర్థిక సాయాన్ని అంద జేశారు. బాధితులు మండే వెంకటేశ్వరావుకు, భాగ్యరావుకు ఎంపీ మోపిదేవి రూ.20వేల నగ దును అందించినట్లు తెలిపారు. ప్రభుత్వ సాయం రూ.5 వేలు లెక్కన.. ఒకోక్కరికి రూ.15వేలు అందించినట్లు ఎంపీపీ తెలిపారు. సర్పంచ్ షేక్ గుల్జార్‌బేగం, వైఎస్సార్ సీపీ నాయకులు సుభాని, మండే సురేష్, ఆలీ బుడ్డా, అబ్దుల్‌కరీం పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి



రేపల్లె: విద్యార్థి దశ నుంచే సేవా కార్యక్ర మాల్లో పాల్గొనాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య అన్నారు. ప్రభుత్వ ఏబీఆర్ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో మంగళవారం నిర్వహించిన క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొనే విద్యార్థులకు నాయకత్వం, స్నేహం, పనిపట్ల అంకితభావం వంటి లక్షణాలు అలవడుతాయన్నారు. విద్యార్థులు వైద్యశాల ఆవరణంలోని పిచ్చి మొక్కలను తొలగించారు. ఎన్‌సీసీ కేర్ టేకర్ నిరంజన్, రెడ్ క్రాస్ అసోసియేషన్ సభ్యులు, బ్లడ్ బ్యాంక్, ప్రభుత్వ వైద్యశాల, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



వెల్లటూరు(భట్టిప్రోలు): వెల్లటూరు జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు నిరీక్షణరావు బదిలీపై వెల్లడంతో ఆయనను, ఉపాధ్యా యులు దాసరి కృష్ణయ్య, ఎండీ అయూబ్, బొ లిశెట్టి పద్మావతి, డొక్కు సుబ్రహ్మణ్యం, సుద్ద పల్లి కృపావరంను మంగళవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఎంపీపీ లలిత కుమారి పాల్గొని, మాట్లాడారు. హైస్కూల్ అభివృద్ధికి కృషి చేసిన హెచ్ఎం, ఉపాధ్యాయు లను అభినందించారు. విశ్రాంత ప్రధానోపా ధ్యాయుడు మోటూరు వాసుదేవరావు, హెచ్ ఎం కర్రా అరుణకుమారి, ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్, శివరామకృష్ణ, సుధాకర్ పాల్గొన్నారు.

ఆరుతడి పంటలను సాగు చేయాలి



కర్లపాలెం: రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని డీడీఏ విజయనిర్మల తెలి పారు. దుండివారిపాలెం, బోలాయపాలెం గ్రామాల్లో మంగళవారం పర్యావరణ అను కూల జీవన విధానాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విజయనిర్మల మాట్లా డుతూ నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాం తాల్లో ఆరుతడి పంటలు అపరాలు, చిరుధా న్యాల సాగు చేయాలని చెప్పారు. భూసారాన్ని పెంపొందించుకోవటానికి పశువుల ఎరువుతో పాటు జీవన ఎరువులు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేం ద్రం కో-ఆర్డినేటర్ ఓ బాద్య, శాస్త్రవేత్తలు విజ యభినందన, టి.ప్రశాంత్, జిల్లా వనరుల కేం ద్రం ఏవో ఉమామహేశ్వరి, ఏవో సుమంత్ కుమార్, విస్తరణాధికారులు, భాగ్యలక్ష్మి, బాష, రైతులు పాల్గొన్నారు.

వెద పెట్టిన వరి చేలకు నష్టం

తెనాలి: భారీ వర్షాలకు ఐదు వేల ఎకరాల్లో వెద పద్ధతిలో సాగు చేసిన వరి విత్తనం దెబ్బ తిని రైతులకు నష్టం వాటిల్లిందని ఆంధ్రప్ర దేశ్ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి వెల్లడించారు. మం గళవారం రైతు ప్రతినిధి బృందం రైతులతో కలిసి అయితానగర్, తేలప్రోలు, కంచ ర్లపాలెం, నేలపాడు గ్రామాలను సందర్శిం చారు. ఇరిగేషన్, డ్రెయినేజీ, మున్సిపల్ అధి కారుల నిర్లక్ష్యం కారణంగా తాము నష్ట పోయామని రైతులు మేకల చిట్టిబాబు, వేజండ్ల రోశయ్య, మహబూబ్‌ఖాన్ ఆవేదన వ్యక్తంచేశారు. ఫలితంగా దాదాపు 5 వేల ఎకరాల్లో చల్లిన వరి విత్తనం కుళ్లిపోతోందని చెప్పారు. ఇప్పటికే ఎకరాకు రూ.5-7 వేలు ఖర్చు చేసినట్టు వివరించారు. ప్రభుత్వం రైతులకు తగిన నష్టపరిహారం, ఉచితంగా విత్తనాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. రైతుసంఘం అధ్యక్షుడు ముద్దన సాంబశివ రావు, ఈదర మురళి, హారికా ప్రసాద్, పాలేటి వెంకట్రావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి 'జగనన్న సురక్ష'

ఎమ్మెల్యే కోన రఘుపతి



ధృవీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి, జేసీ శ్రీధర్

కర్లపాలెం: ప్రజా సమస్యలను సత్వరమే పరిష్క రించి, ధృవీకరణ పత్రాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహిస్తు న్నట్లు ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. మంగళ వారం బుద్ధాం, నల్లమోతువారిపాలెం గ్రామ సచి వాలయాల్లో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిం చారు. బుద్ధాం సచివాలయంలో డీపీవో డి.రాం బాబు ఆధ్వర్యంలో జరిగిన శిబిరానికి ఎమ్మెల్యే కోన రఘుపతి, జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. నల్ల మోతువారి పాలెం సచివాలయంలో తహసీల్దారు జి.కేశవనారాయణరావు ఆధ్వర్యంలో జరిగిన క్యాం పులో బాపట్ల ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతా రామిరెడ్డి పాల్గొన్నారు. బుద్ధాం సచివాలయంలో 365 మందికి, నల్లమోతువారిపాలెం సచివాలయం లో 216 మందికి ధృవీకరణ పత్రాలను అందజే శారు. ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ గ్రామ సచివాలయం ద్వారా గ్రామాల్లో సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి, సంక్షేమ లబ్ధిని సీఎం వైఎస్ జగన్ అందజేస్తున్నారని చెప్పారు. జేసీ శ్రీధర్ మాట్లాడుతూ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అధికారులు ప్రజల ఇళ్లకే వెళ్లి సమస్యలు తెలుసుకుని, పరిష్కరిస్తున్న విధానం మన రాష్ట్రం లో తప్ప దేశంలో ఎక్కడా లేదని తెలిపారు. ఈ క్రమంలో నల్లమోతువారిపాలెం యానిమేటర్ రమాదేవి బ్యాంకు రుణాలు ఇప్పించినందుకు లం చాలు అడుగుతోందని తహసీల్దారు కేశవ నారాయ ణరావుకు కొందరు వినతిపత్రం అందజేశారు. అనంతరం లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోన రఘుపతి, జేసీ శ్రీధర్, ఏఎంసీ చైర్మన్ సీతారామిరెడ్డి ధృవీక రణ పత్రాలను అందజేశారు. తొలుత రామా లయం వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహానికి వారు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఎం పీటీసీలు గొర్ల కమల, తాండ్ర సాంబశివరావు, కార్యక్రమం ప్రత్యేక అధికారి వి.సైదా, కార్యద ర్శులు డి.పద్మావతి, పి.వెంకటేశ్వరరావు తదిత రులు పాల్గొన్నారు.

ధృవపత్రాల పంపిణీ

చెరుకుపల్లి: మండలంలోని పొన్నపల్లిలో తహసీ ల్దారు బి.వెంకటేశ్వర్లు, తుమ్మలపాలెంలో ఎంపీడీ వో బి.శ్రీనివాసరావు అధ్యక్షతన ఆయా గ్రామ సచి వాలయాల్లో మంగళవారం జగనన్న సురక్ష క్యాం పులు నిర్వహించారు. వైస్ ఎంపీపీ పైనం రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పొన్నపల్లి, తుమ్మల పాలెంగ్రామాల్లో 869 మందికి వివిధ రకాల సరి ఫికెట్లను అందించారు. వైఎస్సార్ సీపీ మండల కనీ ్వనర్ పైనం ఏడుకొండలురెడ్డి, సర్పంచ్‌లు పైనం బసవపున్నమ్మ, చీరాల చెంచుదేవి, ఎంపీటీసీ పిట్టు శివసముద్రాలు, ప్రత్యేక అధికారులు సుధాకర్, భీమాబాయ్, ఈవోపీఆర్డీ మురళి తదితరులు పాల్గొన్నారు.

ధృవీకరణ పత్రాల అందజేత

కొల్లూరు : జగనన్న సురక్ష శిబిరాల ప్రత్యేకాధికా రులు రమణ, రామదాసు మంగళవారం ఈపూరు, ఈపూరులంక సచివాలయాల్లో నిర్వహించిన జగ నన్న సురక్ష కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈపూ



గుడిపూడిలో ధృవపత్రాలు అందుకున్న లబ్ధిదారులు



ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ

రులో 454 మందికి, ఈపూరు లంకలో 325 మం దికి ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. సర్పం చ్‌లు మంచాల వసుందర, మేకతోటి శ్రీకాంత్, అం కమ్మరావు, ఎంపీటీసీ సభ్యులు సుగ్గున అశోక్ కుమార్, పడమట వెంకటలక్ష్మి, ఈపూరు సొసైటీ బ్యాంక్ చైర్మన్ సూర్యదేవర రామకృష్ణ, తహసీల్దార్ ఎ. శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఐ.సత్యనారాయ ణరావు, ఈఓపీఆర్డీ రవికుమార్, ఏపీఎం రాము తదితరులు పాల్గొన్నారు.

ఐలవరంలో జగనన్న సురక్ష

ఐలవరం(భట్టిప్రోలు): మండల తహసీల్దార్ డి.వెంక టేశ్వరరావు మంగళవారం ఐలవరం-2 సచివాల యంలో జరిగిన జగనన్న సురక్ష క్యాంప్‌లో పాల్గొన్నారు. సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, ఎం పీటీసీ సభ్యులు మురుగుడు శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మాచర్ల హేమసుందరరావు, ఈవోపీఆర్డీ టి.ఊహారాణి, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్నవారికి సంక్షేమ పథకాలు

నగరం: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథ కాలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య చెప్పారు. అద్దంకివారిపాలెం, కొలగానివారిపాలెంలో మం గళవారం జగనన్న సురక్ష క్యాంపు జరిగింది. ఎం పీపీ పాల్గొని ధృవీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దారు ఎం.శ్రీనివాసరావు,



ధృవపత్రాలు అందజేస్తున్న వైస్ ఎంపీపీ రంగారెడ్డి

ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి

బాపట్ల అర్బన్: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని బాప ట్ల ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు అన్నారు. వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు కోకి రాఘవరె డ్డితో కలిసి అప్పికట్ల, గుడిపూడి గ్రామాల్లో మంగళ వారం జరిగిన జగనన్న సురక్ష శిబిరాల్లో ఆయన పాల్గొన్నారు. గుడిపూడిలో 652 సర్టిఫికెట్లు జారీ చేసినట్లు తెలిపారు. ఆధార్ కేంద్రం ద్వారా 110 మంది లబ్ధి పొందారని చెప్పారు. అప్పికట్ల సచి వాలయం పరిధిలో 196 సర్టిఫికెట్లు జారీ చేసినట్లు వివరించారు. స్పెషల్ ఆఫీసర్, జిల్లా విద్యాశాఖాధి కారి, తహసీల్దారు సుధారాణి, ఈవోపీఆర్డీ పులి శర త్‌బాబు, డిప్యూటీ తహసీల్దారు శ్రీదేవి, మండల అధికారులు, కార్యదర్శులు జిలాని, సాయి పవన్, ఎంపీటీసీ పులి బ్రహ్మయ్య, సర్పంచ్ అమరేష్ తది తరులు పాల్గొన్నారు.

చందోలులో 1020 ధృవీకరణ పత్రాలు అందజేత

చందోలు(కర్లపాలెం): పిట్టలవానిపాలెం మం డలం చందోలు గ్రామంలోని 1, 2 సచివాలయాల పరిధిలో స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మంగళవారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహిం చారు. ఎమ్మెల్యే కోన రఘుపతి, జేసీ శ్రీధర్ 1,020 మందికి ధృవపత్రాలు అందజేశారు. సర్పంచ్ గౌరీదేవి విజయకుమారి, మునీర్, ఎంపీపీ ఎస్‌కే బాజీ, రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ డైరెక్టర్ అహ్మద్ హుస్సేన్, ఎంపీడీవో బి.మారుతీ శేషమాం బ, తహసీల్దార్ డి.కవిత, ఎంపీటీసీలు కరీము న్నీసా, విజయరాజు, ఈవోపీఆర్డీ కె.పద్మజ తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వంగవీటి కృషి

ఘనంగా వంగవీటి రంగా జయంతి కార్యక్రమాలు

నగరం: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వంగవీటి మోహనరంగ ఏనలేని కృషి చేశారని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య పేర్కొన్నారు. నగ రంలో కాపు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనం గా నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ చందోలు దేవదాసు, తాడివాక అనిల్, నాగం రంగా పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో రంగా జయంతి

కొల్లూరు : నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్య లయంలో మంగళవారం వంగవీటి మోహన రం గా జయంతిని నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో వేమూరు ఎంపీపీ యల్లమాటి మోహన్, గాజుల్లంక,



రంగా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ శ్రీకృష్ణయ్య

వరహాపురం సర్పంచ్‌లు సనక వెంకట్రావు, బుల్లి బాబు, వేమూరు మార్కెట్‌యార్డు చైర్మన్ బొల్లి ముంత ఏడుకొండలు, కిష్కిందపాలెం ఎంపీటీసీ సభ్యుడు పాలిమట్ల ఆనంద్‌కిశోర్, వైఎస్సార్ సీపీ నాయకులు మత్తి సురేష్, మాతంగి రత్నకు మార్, దున్న మేరీసుబాబు తదితరులు పాల్గొ న్నారు.

మహిళా కమిషన్ సదస్సుకు డాక్టర్ శారదకు ఆహ్వానం

తెనాలి: ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఆధ్వర్యం లో విజయవాడలో బుధవారం నిర్వహించ నున్న ప్రత్యేక సదస్సుకు పట్టణానికి చెందిన శారద సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకురాలు డాక్టర్ శారదకు ఆహ్వానం లభించింది. 'సోషల్ మీడియా వేదికగా మహిళలపై దూషణలు- సల హాలు, సిఫార్సులు' అనే అంశంపై మహిళా కమి షన్ విజయవాడలోని హోటల్ ఐలాపురంలో బుధవారం సదస్సు నిర్వహిస్తోంది. తెనాలిలో సొంతంగా వైద్యశాల నిర్వహిస్తూ, సొసైటీని స్థాపించి ఎన్నో సామాజిక, ఉచిత వైద్యసేవలను అందిస్తున్న డాక్టర్ శారద పలు శాస్త్ర, సామాజిక సేవాసంస్థల్లో పనిచేస్తున్నారు. పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల ఫిర్యాదుల కమి టీలోనూ సభ్యులుగా ఉన్నారు. స్థానిక మహిళా కాలేజీలోని పోక్సో చట్టం కమిటీలోనూ బాధ్య తలు నిర్వర్తిస్తున్నారు.

తొలకరి పలకరించింది.. అరక సాగింది



భట్టిప్రోలులో వెద సాగుకు సిద్ధంగా ఉన్న పొలం



కొల్లూరు సమీపంలో వరి నారుమడి

- పదునెక్కిన పొలాలను సాగుకు సిద్ధం చేస్తున్న రైతులు
- వరి సాగులో వెద పద్ధతికి మొగ్గు

భట్టిప్రోలు/కొల్లూరు: తొలకరి వర్షాలు పలకరించ డంతో.. వ్యవసాయ పనులను రైతులు ముమ్మరం చేశారు. పంట పొలాలు పదునెక్కడం తో దుక్కులు దున్ని సాగుకు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో డెల్టా ప్రాంతం కొల్లూరు మండలంలో రైతులు వెద పద్ధతిలో సాగు చేపడు తున్నారు. ఈ పద్ధతిలో వరికి నీటి అవసరం తక్కువగా ఉండటంతో రైతులు అటువైపు మొగ్గు చూపుతున్నారు. కొల్లూరు మండలంలో సుమారు 12 వేల ఎకరాల్లో వరి సాగు జరుగుతుండగా.. ఈసారి 70 శాతం రైతులు వెద పద్ధతికి మద్దతు పలికినట్లు పంట పొలాలను చూస్తే అర్థమవుతోం ది. మండలంలోని క్రాప, అనంతవరం, కొల్లూరు, దోనేపూడి, రావికంపాడు, చినపులి వర్రు, రావికంపాడు, ఈపూరు తదితర గ్రామాల పరిధిలో ఈ ఏడాడి సుమారు 9 వేల ఎకరాల వరకు వెద పద్ధతిలో వరి సాగు జరగవచ్చునని వ్యవసాయశాఖ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పల్లపు ప్రాంతాల్లో 3 వేల ఎకరాల



పసుపు వేస్తున్న రైతులు

వరకు రైతులు యదావిధిగా సాధారణ పద్ధతిలో వరినాట్లు వేసేందుకు నారుమడులు సిద్ధం చేసు కున్నారు. గురుపౌర్ణమిని పునస్కరించుకుని పలు గ్రామాలలో రైతులు వెద పద్ధతిలో సాగుకు శ్రీకారం చుట్టారు.

పసుపు సాగు శ్రీకారం

భట్టిప్రోలు: కష్ణానది పరీవాహక లంక గ్రామాల రైతులు పసుపు సాగు ప్రారంభించారు. చింత మోటు, పెదలంక, పెసర్లంక, వెల్లటూరు, పెద పులివర్రు, ఓలేరు తదితర గ్రామాల్లో ఏటా పసుపు అధిక విస్తీర్ణంలో సాగవుతుంది. ఈ ఏడాది పంట బాగా పండాలి, చల్లగా కాపాడు భూమాతా అంటూ కొబ్బరి కాయలు కొట్టి విత్తు మొదలు పెట్టారు. నాణ్యమైన పసుపు విత్తనం ఎంపిక చేసుకొని ఎకరానికి 7 పుట్లు విత్తనం వేస్తారు. పుట్టు ధర రూ.3 వేలు ఉంది. ఈ ఏడాదై



ఎడ్లతో దుక్కి దున్నుతున్న రైతు



కొల్లూరులో వెద పద్ధతిలో ట్రాక్టర్ ద్వారా వరి విత్తనాలు నాటుతున్న రైతు

నా..పుసుపుకు ఆశించిన ధర లభించాలని రైతులు కోరుకుంటున్నారు. కొందరు రైతులు ఆశించిన ధర లేక.. ప్రత్యామ్నాయంగా అరటి, కంద పం టల వైపు మొగ్గు చూపుతున్నారు.

పేదల సంక్షేమానికి జగనన్న ప్రత్యేక కృషి

రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు

నిజాంపట్నం: పేదల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. మండల కేంద్రమైన నిజాం పట్నంలోని 2వ వార్డు సచివాలయం పరిధిలో మం గళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆయన నిర్వహించారు. బడుగు, బల హీన వర్గాలు, మైనార్టీల సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్నది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనన్నారు. ప్రజా సమస్యలను ప్రజా ప్రతినిధులే స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి తెలుసుకుని పరిష్కరించేలా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రూపుదిద్దు కుందన్నారు. 170 గృహాలు సందర్శించి, సంక్షేమ పథకాల లబ్ధిని ఎంపీ ప్రజలకు వివరించారు. వారి



వృద్ధురాలికి సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎంపీ మోపిదేవి

సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎం పీపీ విజయనిర్మల, జెడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, నాయకులు ప్రసాదం వాసుదేవ, యార్లగడ్డ మద న్‌మోహన్, సర్పంచ్ పోతేరమ్మ, ఎంపీటీసీ నాజర్‌ఖాన్, మత్స్యకార సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నా భూశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరికి ఘన నివాళులు



అల్లూరి విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

చెరుకుపల్లి: దేశ స్వాతంత్య్రం కోసం బ్రిటీష్ వారితో పోరాడిన మన్యం వీరుడు అల్లూరి సీతారా మరాజు అని తహసీల్దారు బి.వెంకటేశ్వర్లు అన్నారు. అల్లూరి జయంతిని మంగళవారం మం డల ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో నిర్వ హించారు. ఆయన చిత్ర పటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. సబ్ రిజిస్ట్రార్ భీమాబాయ్, డిప్యూటీ తహసీల్దారు నిరంజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి పోరాటం చిరస్మరణీయం

రేపల్లె రూరల్: మన్యం వీరుడు, బ్రిటీష్ సామ్రాజ్యాన్ని హడలెత్తించిన అల్లూరి సీతా రామరాజు పోరాటం చిరస్మరణీయమని తహ సీల్దారు డి.మల్లికార్జునరావు పేర్కొన్నారు. అల్లూరి జయంతిని స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. సీతారామరాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. మున్సిపల్ కమిషనర్ విజయసారథి పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఏవో విక్టర్‌పాల్, సిబ్బంది అల్లూరి చిత్రపటానికి నివాళుల ర్పించారు.

భట్టిప్రోలు: అల్లూరి సీతారామరాజు 125వ జయం తి సందర్భంగా స్థానిక విగ్రహాల సెంటర్‌లో ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. వివేకానంద విగ్రహ సాధన కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు. ఐలవరం ప్రాథమిక పాఠశాలలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి విద్యార్థులు నివాళులర్పించారు. హెచ్ఎం కటకం యోగేశ్వరరావు, ఉపాధ్యాయులు జొన్నాదుల సురేష్, మాధవి పాల్గొన్నారు.

యువత అల్లూరి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

బాపట్లటౌన్: అల్లూరి సీతారామరాజు జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఏఆర్ డీఎస్పీ ఎండీహెచ్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. అల్లూరి సీతారా మరాజు జయంతి జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. అల్లూరి సీతారా మరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. డీఎస్పీ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితాన్ని ఆదర్శంగా తీసు కొని విద్యార్థులు, యువకులు నాయకత్వ లక్షణా లను మెరుగు పరుచుకొవాలన్నారు.నివాళులర్పిం చిన వారిలో ఎస్‌బీ సీఐ ఎ. శ్రీనివాస్, డీసీఆర్‌బీ సీఐ పి.బాలమురళీకృష్ణ, అడ్మిన్ ఆర్ఐ ఎల్.మన్మథరావు, వెల్ఫేర్ ఆర్ఐ శ్రీకాంత్‌నాయక్ పాల్గొన్నారు.

గ్రామాల్లో అల్లూరికి ఘన నివాళి

కర్లపాలెం: బ్రిటీష్ వారిని గడగడలాండించిన మణ్యం వీరుడు స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరు సీతారామరాజు జయంతి వేడుకలు కర్లపా లెం, పిట్టలవానిపాలెం మండలాల్లోని పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా జరిగాయి. అల్లూరి చిత్ర పటాలకు పలువురు ప్రజా ప్రతిని ధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళు



అల్లూరి చిత్రపటానికి ఆర్డీవో కార్యాలయ సిబ్బంది నివాళి



అల్లూరి చిత్ర పటానికి తహసీల్దారు వెంకటేశ్వర్లు నివాళి



అల్లూరి చిత్రపటానికి ఏఆర్ డీఎస్పీ నివాళి



అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న వివేకానంద విగ్రహ సాధన కమిటీ సభ్యులు

లర్పించారు.

అల్లూరి ఆశయాలను ఆచరిద్దాం

బాపట్ల: మన్యం వీరుడు అల్లూరి సీతారామరా జును స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు పోవాలని డాక్టరు ఎన్జీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ డీన్ డాక్టరు డీడీ స్మిత్ పేర్కొన్నారు. అల్లూరి జయం తి వేడుకలను కళాశాల్లో మంగళవారం నిర్వహిం చారు. డాక్టరు ఆర్ గణేష్‌బాబు, రవిబాబు, కె.వి.ఎస్ రామిరెడ్డి, డాక్టర్ ఎం.మాధవ, డాక్టర్ బి.హరిబాబు, డాక్టర్ బి.రాజు కిరణ్, డాక్టర్ ఎస్ విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

ధైర్య సాహసాలకు ప్రతీక అల్లూరి

బాపట్ల: ధైర్య సాహసాలకు అల్లూరి సీతారా మరాజు ప్రతీకని ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొ న్నారు. బాపట్ల సూర్యలంక బీచ్ రోడ్డు లో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. శ్రీ క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో 125 జయంతి వేడుకలు మంగళ వారం జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొన్ని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు మంతెన ఆనంద గజపతిరాజు, కార్యదర్శి భాస్కరరాజు, ఉపాధ్యక్షులు నటరాజు, జయనాగరాజు తదితరులు పాల్గొన్నారు. వ్యవ సాయ కళాశాల డీన్ డాక్టరు వి.శ్రీనివాసరావు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళులరి ్పంచారు. కార్యక్రమంలో డా, బి.విజయాభినందన, డా. కె.శ్రీనివాసులు, డా. కె.ఎస్.రవి కుమార్, డా.టి.వెంకట శ్రీధర్, డా. కె.విజయ్ ప్రకాశ్, డా.సి.సంధ్య రాణి, డా.ఎం.లత పాల్గొన్నారు.

పింగళి దీప్తి ఖండాంతర కీర్తి

బాపట్ల అర్బన్: జాతీయ జెండాకు రూపకల్పన చేసి, తెలుగువారి కీర్తి పతాకాన్ని అంతర్జాతీయ స్థాయిలో పింగళి వెంకయ్య ఎగురవేశారని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు అన్నారు. పింగళి వర్ధంతి సందర్భంగా మంగళవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ వద్ద పిం గళి వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనం గా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి అస్తిత్వానికి చిహ్నమైన జెం డాను తీర్చిదిద్ది తెలుగువారి ఖ్యాతిని ఇనుమడింప చేశారన్నారు. కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ కె. జితేం ద్ర, కవిత సొసైటీ అధ్యక్షుడు బి.రాజారావు, ఏపీపీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉమామహేశ్వర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



పింగళి వెంకయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఫోరం సభ్యులు, విద్యార్థులు

ఇద్దరు అదృశ్యం

తెనాలిరూరల్: వేర్వేరు ఘటనల్లో ఇద్దరు అదృ శ్యంపై కేసులు మంగళ వారం నమోదయ్యా యి. పోలీసుల కథనం మేరకు సుల్తానాబాద్‌కు చెందిన 53 ఏళ్ల ఆకురాతి శ్రీని వాసరావు 1న ఇంటి నుం చి వెళ్లి తిరిగి రాలేదు. మారీస్‌పేట సీఎం కాల నీకి చెందిన 31 ఏళ్ల రమడి ఈశ్వరరావు అదే రోజు కనబడకుండా పోయాడు. కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం.విజయ్‌కుమార్ తెలిపారు.